ప్రజాశక్తి

మంగళవారం 2 జనవరి 2024



ఇఇగా కొండయ్య పడాల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పాడేరు: పంచాయతీరాజ్ రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా టీ.కొండయ్య పడాల్ కు ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం ఆయన రెగ్యులర్ ఈఈగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడే గత ఏడాది నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఏజెన్సీలో చదువుకున్న తనకు ఐటీడీఏ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ప్రభుత్వం నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. పంచాయతీరాజ్ విభాగంలోని పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



కదం తొక్కుతూ.. పదం పాడుతూ..



కొయ్యూరులో కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు

-ఆటపాటలతోనే నిరసన -సమ్మె శిబిరాల్లో నూతన సంవత్సర వేడుకలు - కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళనలు



విఆర్ పురంలో...

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మె శిబిరాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేకులను కట్ చేశారు. పలు చోట్ల ఆటలతో నిరసనలు తెలియజేశారు.

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె సోమవారం నాటికి 21వ రోజుకు చేరింది. సమ్మెను ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆధ్వర్యంలో కొనసాగించారు. సమ్మె శిబిరంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అంగన్వాడీలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, సిపిఎం మండల కార్యదర్శి పాంగి భీమరాజు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, వంతాల లైకోన్, అంగన్వాడీల అధ్యక్ష కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెదబయలు: స్థానిక అంబేద్కర్ కూడలి జంక్షన్ వద్ద అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు 2024 ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బోండా సన్నిబాబు, సీతగుంట సర్పంచ్ పి మాధవరావు, ఎంపీటీసీ కె.బొంజుబాబు, టిఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు థాంగుల జగత్ రాయ్, సిపిఎం మండల కమిటీ బోండా గంగాధరం, కె శరబన్న, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు టి.రాజమ్మ, పద్మ, కూడా కొండమ్మ, సుశీల, మంగ పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శి టి.క్రిష్టారావు, సీఐటియు కార్యదర్శి అప్పలకొండపడాల్‌లు కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా క్రిష్టారావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా సమ్మెను కొనసాగించంచడం అభినందనీయమన్నారు. 3న కలక్టరేట్ ముట్టడి కార్యక్రమనికి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు అప్పలకొండమ్మ, కృష్ణవేణి, పద్మ, కృష్ణకుమారి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

జిమాడుగుల: మండల కేంద్రంలో అంగన్వాడీలు కోలాటం ఆడుతూ నిరసన చేపట్టారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వి. పండుబాబులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం అంగనవాడి యూనియన్ నేతలను పిలిచి సమస్యలు పరిష్కారం చేయకుండా సమ్మెను పక్కదారి మళ్ళించే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ అంగనవాడిలు సమ్మె వెంటనే విరమించకపోతే ప్రత్యామ్నాయ విధానాలు చేపడతామని పేర్కొనడం సరికాదన్నారు. కనీస వేతనం ర.26 వేలు, గ్రాడ్యుటీ, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు కే.బాబురావు, శ్రీను బాబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మోదకొండమ్మ, వరహాలమ్మ, అన్నపూర్ణ, రాజేశ్వరి, విద్య, కాంతమ్మ, వెంకటలక్ష్మి, సింహాచలం పాల్గొన్నారు

అనంతగిరి: అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని జెడ్పీటీసీ గంగరాజు సందర్శించి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కనీస వేతనం రూ 26లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి, టోకురు సర్పంచ్ కె.మోస్య, సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నాగులు, గిరిజన సంఘం మండల నాయకులు జె.సుబ్బారావు, ఏపీ ఎంపీటీసీ యూనియన్ నాయకులు ఎస్.చిన్నారావు, అంగన్వాడి నాయకులు మంజుల, లక్ష్మీ, అరుణకుమారి, సుబ్బమ్మ పాల్గొన్నారు.



అనంతగిరిలో కేక్ కట్ చేస్తున్న జెడ్‌పిటిసి గంగరాజు

కబడ్డీ ఆడుతూ వినూత్న నిరసన

కొయ్యూరు : సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలో సోమవారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో కబడ్డీ ఆడుతూ వినూత్న నిరసన తెలిపారు. 21వ రోజున సమ్మెకు సంఘీభావం తెలిపి పాల్గొన్న సిఐటియు నేతలు, అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండివైఖరి వీడి, సమ్మె విరమణ చర్యలు చేపట్టాలని, లేకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ నేతలు అచ్చియ్యమ్మ, .ముత్యాలమ్మ పాల్గొన్నారు.

ముగ్గులు వేసి నిరసన

విఆర్.పురం: అంగన్వాడీల నిరవధిక సమ్మె 21వ రోజున సోమవారం మండల కేంద్రంలోని రేఖపల్లి జంక్షన్‌లోని దీక్షాశిబిరం వద్ద ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ 21రోజులుగా అంగన్వాడీ మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే, మాట తప్పిన సిఎం జగన్, ప్రభుత్వ పెద్దలు సిగ్గులేకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. సిఐటియు జిల్లా సభ్యులు సున్నం రంగమ్మ, మండల అధ్యక్షులు నాగమణి, మండల కార్యదర్శి రాజేశ్వరి, యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో...

రాజవొమ్మంగి : సమస్యలు పరిష్కారానికి అంగన్వాడీలు నూతన ఉత్తేజంతో పోరాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు పిలుపునిచ్చారు. 21వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా బెంగళూరు గృహం ఎదురుగా సమ్మె దీక్ష శిబిరం వద్ద అంగన్వాడీలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యమ గేయాలకు రోడ్డుపైనే లయబద్ధంగా అంగన్వాడీలు నృత్యాలు చేశారు అంగన్వాడీల ఉద్యమానికి ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, డివైఎఫ్ఐ నాయకులు టి శ్రీను భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఎస్ వీరబాబు తదితరులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టి శ్రీను, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, నూకరత్నం, కె లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం పాల్గొన్నారు.

రంపచోడవరం : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మెకు రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వంతల రాజేశ్వరి మద్దతు తెలిపారు దీక్ష శిబిరంలోఅంగన్వాడీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, ఐటిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి సత్తిబాబు, తెలుగు యువత అధ్యక్షులు సిద్ధ వెంకన్న, లంక హరిబాబు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, యూనిట్ ఇంచార్జ్ కొంజం బపన్నదొర, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు వై నిరంజన్ దేవి, యూనిట్ ఇంచార్జి మడకం పండు దొర, మాజీ మండల అధ్యక్షులు ధారా వెంకన్న, చక్రపాణి, నాగిరెడ్డి, కోసు నాగు, జనసేన నాయకులు కురసం చెల్లన్న ధొర, పండ కష్ణమూర్తి, చోడి నరేష్ మరి కారం పోతురాజు కారం పోతురాజు, మడి నరసన్న ధర, సారపు జోగిదర, జానకి పాల్గొన్నారు.

మారేడుమిల్లి: నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు దీక్షాశిబిరంలో యూనియన్ నాయకులు రత్న కుమారి, ప్రసూన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దీక్ష శిబిరం వద్ద పాటలు పాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కూనవరం : నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు సోమవారం సమ్మె శిబిరం నుండి పంచాయితీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, అక్కడ పంచాయతీ సిబ్బందికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ నాయకులు కొమరం పెంటయ్య, యూనియన్ కార్యదర్శి లలిత, అధ్యక్షులు అన్నపూర్ణ, కన్నా, అంజు, సావిత్రి లక్ష్మి పాల్గొన్నారు.



పెదబయలులో...

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి- చింతూరు: యుటిఎఫ్ నూతన డైరీ, నూతన సంవత్సర కేలండర్, అధ్యాపక దర్శిని, ఎస్ఎస్ఎస్ మోడల్ పేపర్లను ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే ఆవిష్కరించారు. సోమవారం చింతూరు ఐటిడిఎ వద్ద యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పి.కృష్ణయ్య మాట్లాడుతూ యుటిఎఫ్.అధ్యాపక దర్శినిలో అందరికీ ఉపయోగపడే ఆర్థిక పరమైన అంశాల జిఒలు తెలుగు, ఇంగ్లీష్‌లో అందరికీ అర్థమయ్యేలా ప్రచురించి ఉన్నాయని, నూతన డైరీలో ఇప్పటి వరకు ప్రభుత్వ సర్వీసుల్లో అమలు చేస్తున్న మూల వేతనాలకు సంబంధించిన ఫే ఫిక్సేషన్,సెలవులతో కూడిన వివరాలు ఉంటాయన్నారు. పదవ.తరగతి మోడల్ పేపర్లు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటయన్నారు.కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమ రాజు, బొగ్గ.ముత్తయ్య, కోశాధికారి కుర్సంబ్రహ్మయ్య,, గౌరవాధ్యక్షడు కె.భీమయ్య, బొగ్గ నారాయణ, నాగేశ్వరరావు, సోడి బాబురావు, పులి.జోగారావు, కె.ముత్తయ్య., కన్నయ్య, ఐటిడిఎ సబ్ కమిటీ సభ్యులు వెంకట్‌నారాయణ పాల్గొన్నారు.

యూనియన్ భవన నిర్మాణానికి అంగన్వాడీల సన్నాహాలు



గుర్తించిన స్థలంలో జెండా ఆవిష్కరిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి -కొయ్యూరు : సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు, తమ యూనియన్‌కు ఒక కార్యాలయం ఉండాలని సంకల్పించారు. దీనికోసం అవసరమైన స్థలాన్ని గుర్తించి, అక్కడ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో పశు వైద్యశాల సమీపంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థల సేకరణ చేపట్టి, యూనియన్ భవనం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాలయం భవనం లేక ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్నామని, అందుకే మండల కేంద్రంలోని పశువైద్యశాల సమీపంలో ఉన్న స్థలంలో తొందరలోనే కార్యాలయం నిర్మిస్తామన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు అచ్చియమ్మ, ముత్యాలమ్మతోపాటు సిఐటియు నాయకుడు వై అప్పలనాయుడు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు ఎస్ సూరిబాబు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

సిపిఎం ప్రజాప్రతినిధుల సమావేశం

ప్రజాశక్తి- కూనవరం : వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాలను తూట్లు పొడిచి, పంచాయతీలు, సర్పంచ్‌లకు అధికారాలు, నిధులు లేకుండా చేసి, ఏకంగా ఈ వ్యవస్థనే నిర్వీర్యం చేయాలని చూస్తోందని వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో
సిపిఎం ప్రజాప్రతినిధుల సమావేశం సర్పంచ్ మడకం నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైస్‌ఎంపిపి కొమరం పెంటయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి,సామాజిక సమస్యలు పరిష్కారానికి గ్రామపంచాయతీలలో గ్రామసభలు ముఖ్యమని పంచాయతీరాజ్ చట్టం చెబుతున్నా. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం దాన్ని కాలరాసిందన్నారు.
సిఎం జగన్ బటన్ నొక్కే సభలతో పాటు, గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి గ్రామసభలు పెట్టేదానికి చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. జనవరి నెలలో గ్రామ పంచాయతీ పరిధిలో వున్న సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని గ్రామ సభలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు, ఏజెన్సీ ప్రాంతంలో పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు, వ్యవసాయం, రోడ్లు డ్రైనేజీ, మంచి నీటి సమస్యలపై చర్చించి పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించాలని, లేకుంటే తామే గ్రామసభలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచులు బొగ్గ రామారావు, సోడే శంకర్ , వెంకమ్మ, ఎంపిటిసిలు కారం జయసుధ, దర్మల అమ్మోజీ పాల్గొన్నారు..



సిపిఎం ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న పెంటయ్య

కొత్త సంవత్సరంలో సుభిక్షంగా ఉండాలి

ప్రజాశక్తి -రంపచోడవరం : నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ నివాస గృహ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులుసిబ్బందితో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఏజెన్సీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్‌కు వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు, తహశీల్దార్లు పి వి వి జె. కుమార్, కె.శీనివాసరావు, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, తాతారావు, సుబ్రమణ్యం, డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్లు, ఎంపిడిఒలు, డిటిలలు రెవిన్యూ అసోసియేషన్ ప్రతినిధి ఎస్‌కె.జిలానీ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు

చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు

సీలేరు: సీలేరులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇళ్ల ముంగిట్లో రంగురంగుల రంగవల్లితో తీర్చిదిద్దారు. యూసిఐఎం, పెంతుకోస్తు, గేస్తామనే తదితర చర్చిల్లో క్రైస్తవులు కేకులు కట్‌చేసి, పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీలేరులో కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్, ఎం. సత్తిబాబు, వి అప్పారావు, వైసిపి నేత ఎంపిటిసి పిల్ల సాంబమూర్తి, సర్పంచ్ దుర్జో చర్చిల్లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.



జెన్‌కో సిఇ శ్రీధర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఇంజినీర్లు

జెన్‌కో సిఇకి ఇంజినీర్లు శుభాకాంక్షలు

సీలేరు: ఎపి జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని జెన్‌కో అతిథిగృహంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో జెన్‌కో చీఫ్ ఇంజినీర్ స్థాయి అధికారిగా శ్రీధర్ తొలిసారిగా సీలేరు కాంప్లెక్స్‌కు వచ్చి ఇక్కడ ఇంజినీర్లుకు శుభాకాంక్షలు చెప్పడంపై వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. జెన్‌కో సిఇ శ్రీధర్‌కు జెన్‌కో ఎస్ఇ (సివిల్) కెకెవి. ప్రశాంత్ కుమార్ ఇఇ ప్రభాకర్, ఎఇ సురేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి సీలేరు జల విద్యుత్ కేంద్రానికి చేరుకొని ఇంజనీర్లు కార్మికులతో సమావేశం అయ్యారు. కార్యక్రమంలో మోతుగూడెం, డొంకరాయి ఇఇ (సివిల్)వరప్రసాద్, విజయ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి



ఏరియా ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబీకుల ఆందోళన


ప్రజాశక్తి- రంపచోడవరం : రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని సోమవారం రంపచోడవరం ఏరియా ఆసుపత్రి ఎదుట సిఐటియు, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో విద్యార్థి మృతికి కారణమైన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ ప్రమాదంలో మతి చెందిన ఇంటర్ విద్యార్థి నెరం సత్య వరప్రసాద్ కుటుంబానికి రూ.25లక్షల పరిహారం, ఇతర ప్రయోజనాలను కల్పించి న్యాయం చేస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇస్తేనే గానీ మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఇచ్చేది లేదని ఆందోళన చేశారు.. విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎఎస్‌పి జగదీష్ అడహళ్లి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజు అక్కడకు చేరుకుని, బాధితుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి హాస్పిటల్ వద్దకు వచ్చి, విద్యార్థి కుటుంబీకులను పరామర్శించారు ర్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిమల్లె రెడ్డి శాంతి రాజు మాజీ సర్పంచ్ వై నిరంజనీదేవి పాల్గొన్నారు.

జెన్‌కో ఎడిఇ (సివిల్)గా వెంకట మధు

ప్రజాశక్తి -సీలేరు: ఎపి జెన్‌కో సివిల్ విభాగంలో ఎడిఇగా సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని జెన్‌కో ఇఇ కార్యాలయంలో సోమవారం ఉద్యోగబాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు దిగువ సీలేరు డొంకరాయి ప్రాజెక్టులో సివిల్ విభాగంలో విధులు నిర్వహించారు. చీఫ్ ఇంజనీర్ బి..శ్రీధర్ ఉత్తర్వులు మేరకు బాధ్యతలు సీలేరు లో సోమవారం విధులు చేపట్టారు. ఇక్కడ ఎడిఇ (సివిల్)గా విధులు నిర్వహించే అప్పలనాయుడును దిగువ సీలేరు డొంకరాయి ప్రాజెక్టుకు బదిలీ చేయగా, ఆయన అక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వెంకటమధు మాట్లాడుతూ, జెన్‌కో సిఇ శ్రీధర్ ఆదేశాల మేరకు బాధ్యతలను నిర్వహిస్తానన్నారు.

అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రంపచోడవరం : నూతన సంవత్సర సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఎఎస్‌పి జగదీష్ అడహళ్లి, రంపచోడవరం ఎంఇఒ కెవివి సత్యనారాయణలను ట్రైబల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లవకుశ దొర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యజేశారు..



ఎఎస్‌పి శుభాకాంక్షలు చెబుతున్న టిడిడబ్ల్యుఎ నేతలు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-నక్కపల్లి:జాతీయ స్థాయి హాకీ పోటీలకు 18 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. నక్కపల్లి హాకీ క్రీడా మైదానంలో నవంబర్ 3 నుండి 5వ తేదీ వరకు జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ -17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో బాలికల విభాగం నుండి ఏపీలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న వారిలో 18 మంది హాకీ క్రీడాకారులు ప్రతిభ కనబరచడంతో జాతి స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నక్కపల్లి నుండి క్రీడాకారులు ఎం.పూర్ణిమ, పి.విష్ణు వర్ధిని, మిగిలిన ప్రాంతాల్లో 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని, ఏపీ జట్టు తరపున ఈనెల 1 నుండి నుండి కర్ణాటక కొడగు జిల్లా మెడికర్ లో 67వ ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులుకు ట్రాగ్ షూట్‌లు, షూస్ పంపిణి చేశారు. అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, బాపట్ల పిజికల్ డైరెక్టర్ వీర భద్రం, టీమ్ మేనేజర్ వాసంతి, పరవాడ పీడీ తులసి సత్యవతి, నక్కపల్లి హైస్కూల్ పిడి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు, కోచ్ రాంబాబు, కే.నానాజీ, రమణ, ప్రసాద్, రమేష్‌లు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

అయ్యన్న సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో నాతవరం మండలానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం నర్సీపట్నంలో అయ్యన్న ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మాధవనగరం గ్రామానికి చెందిన గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామనికి చెందిన 25 మంది, కెవి.శరభవరం నుంచి కొంత మంది పార్టీలో చేరారు. వీరందరికి అయ్యన్న పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, నూతన సంవత్సరం నాడు టీడీపీలో చేరికలు జరగడం శుభ సూచికమన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ పాల్గొన్నారు.

5న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:విజయవాడలోఈ నెల 5న జరిగే దర్నాని జయప్రదం చేయాలని ఏపి మిడ్డేమిల్ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న పిలుపునిచ్చారు. సోమవారం నర్సీపట్నం సిఐటియు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులు వేతనాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్, యూనిఫారంను అందించాలన్నారు. హైస్కూల్లో వంట చేస్తున్న కార్మికులకు వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని, స్కూల్ విలీనం పేరుతో తొలగించిన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని తదితర డిమాండ్ల సాధనకై ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీడ్డేమీల్ పథకం కార్మిక సంఘం నాయకులు చిన్నతల్లి, సత్యవతి, నూకరాజు, జగది తదితర్ల పాల్గొన్నారు.

3న పంచాయతీరాజ్ సదస్సు

ప్రజాశక్తి-యస్.రాయవరం: ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో ఈనెల 3న మంగళగిరిలో జరగనున్న పంచాయతీరాజ్ సదస్సు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు యేజర్ల వినోద్ రాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులు, అధికారాలను తొలగించిందన్నారు.రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఐక్యమై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఈ రాష్ట్ర సదస్సులో రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

న్యూ పోర్టు క్రైం కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి- గాజువాక, ఉక్కునగరం : ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ వై.రామును నగర పోలీసు కమిషనర్ సోమవారం సస్పెండ్ చేశారు. రాము ప్రస్తుతం న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ క్రైమ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 2013లో ఒక యువతి పట్ల ప్రేమ పేరుతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై అప్పట్లో ఆమె 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించడంతో రాము మిన్నకుండిపోయాడు. మళ్లీ ఇటీవల కాలంలో ఆమెను వేధించడం ప్రారంభించాడు. దీంతో ఆమె దువ్వాడ పోలీసులకు, నగర సిపి రవిశంకర్‌కు ఫిర్యాదు చేశారు. సిపి విచారణకు ఆదేశించారు. విచారణలో కానిస్టేబుల్ వేధిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో రామును సస్పండ్ చేశారు.

అసంపూర్తిగా వంతెన పనులు

సొంత డబ్బులతో పూర్తిచేసుకుంటున్న గిరిజనులు



అసంపూర్తిగా నిలిచిన వంతెన పనులు

ప్రజాశక్తి -అనంతగిరి : రెండు జిల్లాల, మండల పంచాయతీ పరిధి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంతెన పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాకపోకల ప్రయాణకులకు తీవ్ర ఇబ్బంది తలెత్తింది. దీంతో సొంత డబ్బులు వంతెన పనులు చేపట్టేందుకు గిరిజనులు కంకణం కట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ జిలుగులపాడు, దెబ్బలపాడు మార్గ మధ్యలో మిషన్ పాడేరు కనెక్టివిటీ కింద ఎసిఎ నిధులు రూ 2 కోట్ల 20 లక్షలతో 2021, 22 సంవత్సరంలో పనులు ప్రారంభించారు. ఆ నిధులతో సరిపడా పనులు చేపట్టగా చివరి భాగం నిధులు సరిడక పనులను గుత్తేదారులు నిలిపివేశారు. దీంతో రొంపల్లి పంచాయతీ పరిధి గ్రామాలకు చెందిన గిరిజనులు ఇంటింటికి చందాలు వేసుకుని సుమారు లక్ష రూపాయలు పైన చేతి డబ్బులతో నిలిచిపోయిన వంతెన పనులను లారీ, ట్రాక్టర్లతో పై మట్టి పోసి రాకపోకల తాత్కాలికంగా పనులను చేపట్టామని రొంపల్లి పంచాయతీ మాజీ ఎంపీటీసీ శామ్‌షన్ అన్నారు. ఈ వంతెన పూర్తి అయితే అనంతగిరి మండలం పరిధి చిలకలగెడ్డ, రొంపల్లి, విజయనగరం జిల్లా అడ్డతీగల పంచాయతీ పరిధి సుమారు 36 గ్రామాలకు పైగా రాకపోకలకు సౌకర్యం కలుగుతుందని, ప్రభుత్వం నిలిచిపోయిన వంతెన పనులు పూర్తి చేసేందుకు సరిపడ్డ నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు ఈ గెడ్డపైనే ముగ్గురు గల్లంతై మృత్యువాతకు గురైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి ప్రాణా నష్టం జరగకుండా ఉండాలంటే వంతెన పనులు పూర్తి తప్ప మరో మార్గం లేదని అన్నారు



సొంత డబ్బులతో వంతెనపై రాకపోకలకు అనుగుణంగా పనులు పూర్తిచేసుకుంటున్న గిరిజనులు



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2024 నూతన క్యాలెండర్, డైరీ లను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో బి.ఉషారాణి, ఎంఈఓ ఎస్.సుందర్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు ఎస్.కన్నయ్య, ఎల్.నారాయణ, గౌరవ అధ్యక్షుడు టి.సుబ్బారావు, మండల నాయకుడు ఎల్బి దుక్కు పాల్గొన్నారు.

ఉపమాకకు పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపమాక వెంకన్న ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సోమవారం నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ధనుర్మాసోత్సవాలు గత కొన్ని రోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగానే సోమవారం పరమపదం ఉత్సవం నిర్వహించారు. స్వామివారిని అద్భుతంగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -ప్రక్కపల్లి:మండలంలోని పెదతీనార్ల గ్రామ ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు వృద్ధులకు, పేద మహిళలకు దుప్పట్లు, కంచాలు పంపిణీ చేశారు . పెదతీనార్ల పంచాయితీ దొండవాకలో చర్చిలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు పురస్కరించుకొని వంద మంది మహిళలకు దుప్పట్లు, కంచాలను అందజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి -యంత్రాంగం

దుంబ్రిగుడ:మండల కేంద్రంలో న్యూ ఇయర్ వేడుకలను అల్లూరి యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు సిబ్బంది బొకేలను అందజేస్తూ శుభకాంక్షలు తెలపడంతో కార్యాలయల్లో సందడి వాతావరణం నెలకొంది. కించమండ, అరుకు, గుంటసీమలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గిరి యువత, విద్యార్థులు పాల్గొన్నారు.




కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అధికారులు

కలెక్టర్, పిఒలకు శుభాకాంక్షల వెల్లువ

పాడేరు:జిల్లా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో, నిబద్ధతతో విధులకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను కలెక్టర్ చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల పట్ల ప్రేమాభిమానాలు ప్రదర్శించి వారికి కావలసిన సేవలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో స్థానిక శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దంపతులు, సంయుక్త కలెక్టర్ కె.కార్తిక్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వివి.రమణమూర్తి, సర్వే అండ్ లాండ్స్ అధికారి, జిల్లా పౌర సంబంధాల, రెవిన్యూ, గిరిజన సంక్షేమ, పంచాయతి అధికారులు, పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పిఒ అభిషేక్‌కు ఘన సత్కారం

పాడేరు: సమగ్ర గిరిజన సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్‌కు సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఐటిడిఎ అధికారులు ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించారు. పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు టి.నర్సింగరావు, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి



పిఒను గజమాలతో సత్కరిస్తున్న అధికారులు

ఎస్ ప్రభాకర్, ఎం వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, వెలుగు అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రపంచ ఖ్యాతే లక్ష్యంగా విశాఖ నగరాభివృద్ధి


ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుతూ.. ప్రపంచ ఖ్యాతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 2023 మంచి ముగింపుగా నిలిచిందని, 2024లో మరిన్ని మెరుగైన ప్రాజెక్టుల అభివృద్ధి కోసం జివిఎంసి కృషి చేస్తుందని తెలిపారు. సమ్మెలో ఉన్న జివిఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - కొయ్యూరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మంప పంచాయతీ మాజీ సర్పంచ్ ఇంగువ హరిమూర్తి పడాల్ సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. ఆయన మృతికి జిసిసి మాజీ చైర్‌పర్సన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్, పలువురు టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

25కు చేరిన కోవిడ్ కేసులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరంలో కోవిడ్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారానికి కోవిడ్ సోకి చికిత్స పొందుతున్న వారు 25 మంది ఉన్నారని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు మీడియాకు తెలిపారు. వీరిలో ఐదుగురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, 20 మంది హోం ఐసోలేషన్‌లో ఉన్నారని వెల్లడించారు. వేవ్ స్టార్ట్ అయ్యాక ఇంత వరకూ 598 మందికి పరీక్షలు నిర్వహించగా 38 మందికి పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం చేపట్టిన పరీక్షల్లో పది మందికి పాజిటివ్ వచ్చిందని, వారంతా హోం ఐసోలేషన్‌లో ఉన్నారని చెప్పారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

పండ్లు, ఔషధ మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : పండ్లు, ఔషధ మొక్కలు పంచి ఆంగ్ల నూతన సంవత్సరాన్ని గ్రీన్ క్లైమేట్ సంస్థ స్వాగతించింది. సోమవారం ఉదయం ఎంవిపి కాలనీలోని ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల వద్ద సంస్థ ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఎస్‌వివిపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్, ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కాసు పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న తలనొప్పి

బయటపడుతున్న కుమ్ములాటలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో తెలుగుదేశంలో అంతర్గత కుమ్ములాటలు బయటపడుతున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గం మినహా మిగిలిన చోట సొంతపార్టీలోనూ, మిత్రపార్టీ జనసేన నుంచీ సమస్యలు ముందుకొస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో తమ పట్టు పెంచుకొని సీటు సంపాదించుకోవాలన్న ఆరాటం అందరిలో మొదలైంది. కొన్ని నియోజకవర్గాల్లో అంతర్గతపోరు టిడిపిలో వుండగా, ఇవేవీలేనిచోట మిత్రపార్టీ జనసేన నాయకత్వం నుంచి సమస్యలు ముందుకొస్తున్నాయి. ఈ పరిణామాలు టిడిపి శ్రేణులను ఆందోళనకు గురిజేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి తగిన సహకార వాతావరణం కిందలేకపోవడంతో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులూ పోటీ చేయడానికి ఆలోచిస్తున్నారు. మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పార్టీ అనుమతి లేకుండా ఆ నియోజకవర్గంలో పాదయాత్ర చేయడాన్ని పార్టీ సీరియస్‌గా తీసుకుంది. ఎన్నికలు సమీపించే నాటికి నియోజకవర్గంలో తన అనుచరులను ఒకచోటకు తీసుకురావడానికి ఆయన పాదయాత్రను ఎంచుకున్నారు. దీనిపై టిడిపి అధిష్టానం గత నెల 28న షోకాజ్ నోటీసు గవిరెడ్డికి ఇచ్చింది. పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న పాదయాత్రపై వివరణ జనవరి రెండు నాటికి ఇవ్వాలని పేర్కొంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్‌కు టిక్కెట్ ఇచ్చినా ఆయన విజయానికి గవిరెడ్డి సహకరించే పరిస్థితి దాదాపు వుండదని పలువురు చెబుతున్నారు. ఎన్నికలు సమీపించే నాటికి ఈ వైరం మరింత ఎక్కువ కానుంది. ఈ ఇద్దరితో పాటు పైలా ప్రసాదరావు ఎమ్మెల్యేగా పోటీచేయడానికి కుతూహలం చూపుతున్నారు.

చోడవరం టిక్కెట్‌ను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బత్తుల తాతయ్యబాబు ఆశిస్తుండగా వచ్చే ఎన్నికల్లో పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. ఇక్కడా ఇద్దరి నాయకుల మధ్య సఖ్యతలేదు.

అనకాపల్లి నుంచి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఎవరి ప్రయ్నతాలు వారు చేసుకుంటున్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో వీరిద్దరూ పోటీపడి ఫ్లెక్సీలు పెట్టారు. ఎవరి బలం వారు చూపించుకొనే ప్రయత్నం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ప్రస్తుతం టిక్కెట్ కోసం పోటీలేకపోయినా మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పట్ల ఆ పార్టీ క్యాడర్‌లో



పాదయాత్ర నిర్వహిస్తున్న మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి (ఫైల్‌ఫొటో)

వ్యతిరేకత వుంది. ఆమెకు టిక్కెట్ కేటాయిస్తే తాము సహకరించబోమని స్వయానా లోకేష్‌కు ద్వితీయ శ్రేణి నాయకులు తేల్చిచెప్పారు. దీంతో ఇక్కడా టిక్కెట్ కేటాయింపుపై పునరాలోచించాల్సిన పరిస్థితి ఆ పార్టీ అధిష్టానానికి ఏర్పడింది. పెందుర్తి, యలమంచిలి నియోజకవర్గాల్లో టిక్కెట్లపై టిడిపిలో పోటీ లేకపోయినా జనసేన నుంచి సమస్య ఎదురుకానుంది. పెందుర్తి నుంచి పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పోటీకి సిద్ధపడుతుండగా ఆ స్థానం నుంచి జనసేన తరపున పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ప్రయత్నిస్తున్నారు. పెందుర్తి టిక్కెట్‌ను సాధించుకొనేలా ఆయన పట్టుబడుతున్నారు. ఆ హామీతోనే ఆయన వైసిపిని వీడి జనసేనలోకి వెళ్లినట్లు ప్రచారం వుంది.

యలమంచిలి నుంచి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పోటీచేయడానికి తాను సిద్ధపడుతూ, క్యాడర్‌ను సిద్ధంచేస్తుండగా అక్కడి నుంచి పోటీచేయడానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సుందరపు విజయ్‌కుమార్ గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సీట్ల సర్దుబాటులో పెందుర్తి, యలమంచిలి నియోజకవర్గాలు జనసేనకు లభిస్తాయన్న ఆశతో జనసేన నాయకులున్నారు. కిందిస్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు. దీన్ని టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోయినా.. బయటకు ఏమీ అనలేకపోతున్నారు. ఈ రెండు చోట్ల నుంచీ తామే పోటీ చేస్తామని కింది స్థాయిలో చెప్పుకుంటున్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ నుంచిగానీ, జనసేన నుంచిగానీ ఇంతవరకు పోటీ కన్పించకపోవడంతో అయ్యన్నపాత్రుడుకు ఈ తరహా తలనొప్పులు లేవు

ఉక్కు పరిరక్షణ ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను ఆపాలంటూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన రిలే దీక్షలు సోమవారానికి 1005వ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెసి నాయకులు ఉక్కు పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ప్రకటించే వరకు పోరాటం ఆగదని నాయకులు ప్రతిన బూనారు. దీక్షా శిబిరం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ ప్రజలకు, కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్ ఎం.మన్మధరావు మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రజల సంపద అని అన్నారు. ప్లాంటును పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలన్నారు. అప్పుడే లాభాల బాట పడుతుందని తెలిపారు. తమ రాజకీయ ప్రయోజనాలను ప్రస్తుతం పక్కన పెట్టి కేంద్రంతో పోరాడి స్టీల్‌ప్లాంట్ రక్షణకు వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు చిత్తశుద్ధితో పూనుకోవాలని, అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

దీక్షల్లో మల్కాపురం జోన్ హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు కార్మికులు, మున్సిపల్, ముఠా కార్మికులు కూర్చున్నారు. కార్యక్రమానికి సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు అధ్యక్షత వహించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో జెఎసి నేతలు పి.మణి, పడాల రమణ, ఎం.సూరీడు, లక్ష్మి (ఐద్వా), వై.రాజు (కెవిపిఎస్), కెవిపి చంద్ర మౌళి (మెడికల్ రిప్స్), టి.కామేశ్వరరావు (ప్రజారోగ్య వేదిక) గణేష్ (డివైఎఫ్ఐ), ఎల్‌జె.నాయుడు (ఎస్ఎఫ్ఐ), జివి.రమణ (వార్వా), జి.నాయిన బాబు (రైతు సంఘం), పి.వెంకటరావు (హాస్పిటల్స్), ఎ.సింహాచలం (తోపుడు బండ్లు), ఎం.చంటి (ప్రజానాట్యమండలి), సిహెచ్ కాసుబాబు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, దాతలు

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -కొయ్యూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం, బషీర్‌ఖాన్, ఎంపిటిసి నూకాలమ్మ ఆధ్వర్యంలో మిరియాల రాజు, ముప్పవరపు శివాజీ ఆర్థిక సాయంతో ముగ్గుల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా పోటీల్లో విజేతలకు తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎంవివి ప్రసాద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో మంగళవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) రెండో విడత కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు అన్ని మండలాల్లో ఈ నెల 2 నుంచి జూన్ 30 వరకు 24 వారాల పాటు శిబిరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు పేర్కొంటూ షెడ్యూల్ వివరాలను సోమవారం వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 605 చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అందులో పట్టణ ప్రాంతంలో 551 శిబిరాలు, మండలాల్లో 54 చోట్ల ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో రెండు శిబిరాలు, పట్టణ ప్రాంతంలో ప్రతి బుధ, గురువారాల్లో రెండు ఆరోగ్య సురక్ష శిబిరాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి నెలా వంద శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి వైద్య శిబిరం వద్ద నలుగురు వైద్యుల బృందం ఉంటుందని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు ఉంటారని తెలిపారు. పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వద్ద జరిగే ఈ క్యాంపుల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో పట్టణ ప్రాంతాల్లో 72 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 172 రకాల మందులను, గ్రామీణ ప్రాంతంలో 92 రకాల మందులను రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు వివరించారు. ఆశ, ఎఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి ఎక్కువ మంది నమోదయ్యేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచారని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి..వెంకట్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి హామీలను విస్మరించడంతో 46 వేల మంది కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో నీటి సరఫరా కార్మికులను కూడా సమ్మెలోకి దించాలని నిర్ణయించుకున్న ప్రకారం జివిఎంసిలో మంగళవారం నుంచి నీటిని బంద్ చేయనున్నామన్నారు. 22, 18 బ్లాక్‌లలో సోమవారం జరిగిన కార్మికుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సమావేశంలో యూనియన్ నాయకులు కె.వెంకటరావు, త్రినాథ్, చలపతి, శంకర్ రెడ్డి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.